# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 311 పేజీలు - 6 మంగళవారం 01 అక్టోబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.





## అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు

### 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చాం

### డిఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 30:** అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు.డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక పక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ పక్రియ నియామక పక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని వివరాలు 2లో

## ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్

- రుణమాఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇందిరాపార్క్ వద్ద దర్నాలో బిజెపి నేతల విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 30:** ఇచ్చిన హామీలు మరిచావా? మరిచిపోయినట్లు నటిస్తున్నావా'.. అంటూ భాజపా శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. రైతు హామీల సాధన కోసం భాజపా ప్రజా ప్రతినిధులు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల దీక్ష చేపట్టారు. రేపు ఉదయం పదకొండు గంటల వరకు జరిగే ఈ దీక్షను ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. అన్నదాతలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, గోడెం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పాల్వాయి హరీశ్‌బాబు దీక్షలో కూర్చున్నారు. వివరాలు 2లో

## మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్

- లక్షన్నర కోట్లు పెట్టి ఏం సాధిస్తారు
- ఇళ్లు ఇస్తామని..ఇప్పుడు కూలుస్తారా
- మూసీలో పట్టాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ
- నమామి గంగే ప్రాజెక్టుకే 40వేల కోట్లు
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్





**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 30:** మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని ఉద్ధరిస్తారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామీ గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమామి గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ వివరాలు 2లో

## జపాన్ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి...


2లో

## దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

- శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు
- లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా
- వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు
- ప్రస్తుత పరిస్తితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలు
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30:** తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీంకోర్టు సరైన విధంగా ప్రశ్నించిందని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు.సోమవారం భూమన సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. దేవుడే కోర్టుతో ఆ మాటలు పలికించాడని తెలిపారు. కొంత ఆలస్యమైనా చివరకు నిజమే గెలుస్తుందని వెల్లడించారు. ఏ తప్పూ చేయలేదు కాబట్టే తాము విచారణ చేయాలని కోరినట్లు గుర్తుచేశారు. స్వామివారి వైభవాన్ని తగ్గించేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు.కాగా, తిరుమల లడ్డూ వివాదంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఘటనపై బీజేపీ నేత సుబ్రమణ్యస్వామి వేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం విచారించింది. తిరుమల లడ్డూ వ్యవహారంలో నిజానిజాలు వివరాలు 2లో

## డిజిట్ కార్డులపై 3 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన


2లో

## ఏకశిలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు


2లో

## మూడో దశ పోలింగ్ నేడే...

- కశ్మీర్‌లో 17స్థానాల్లో మహిళా ఓటింగ్ శాతమే అధికం: ఈసీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30:** జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు విడతల పోలింగ్ ముగియగా.. మంగళవారం జరిగే మూడో దశ పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు.ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు రెండు దశల్లో 50 నియోజకవర్గాలకు నిర్వహించిన ఎన్నికల్లో 17 స్థానాల్లో పురుషులతో పోలిస్తే మహిళల ఓటింగ్ శాతం అధికంగా ఉన్నట్లు వెల్లడించారు.ఆఖరి దశలో 40 స్థానాలకు ఎన్నికలు జరగనుందని తెలిపారు. అక్టోబర్ 8న చేపట్టే లెక్కింపు ప్రక్రియలో ప్రతి రౌండ్ కౌంటింగ్ తర్వాత ప్రతి అభ్యర్థికి పోల్ అయిన ఓట్లను ప్రదర్శిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే నిబంధనలు అమల్లో ఉన్నాయన్నారు. కౌంటింగ్ విధానంపై జరుగుతోన్న తప్పుడు సమాచారాన్ని ప్రజలు నమ్మొద్దని కోరారు. మంగళవారం ఎన్నికలు జరగనున్న 40 స్థానాలకు 415మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 2060 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 20వేల మందికి పైగా పోలింగ్ సిబ్బందిని విధులు నిర్వహించనున్నారు. ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు.

# దసరాకు ప్రత్యేక బస్సులు

## అందుబాటులో 6వేల సర్వీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 30:** దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 6,000 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. ఈ ప్రత్యేక బస్సులు ప్రస్తుత ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు, వివిధ ప్రాంతాలకు మరింత సౌకర్యంగా ప్రయాణం చేసేందుకు సర్వసాధారణ మైన మార్గాల్లో నడుపుతారు. ప్రయాణికులు ఆన్‌లైన్ లేదా బస్సు స్టేషన్‌ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ ప్రత్యేక సేవలు దసరా సమయంలో అనేక మందికి ప్రయోజనకరంగా ఉంటాయి, తద్వారా వారు ఈ పండుగను సుఖంగా జరుపుకోగలుగుతారు. అయితే.. హైదరాబాద్ శివారు నుంచి దసరాకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరుకు సర్వీసులు అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉండనున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని సజ్జనార్ పేర్కొన్నారు.

# డిజిట్ కార్డులపై 3 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన

## - అధికారులో మరోమారు సిఎం రేవంత్ సమీక్ష




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 30:** కుటుంబ డిజిటల్ కార్డుల పంపిణీ సమయంలో కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే కుటుంబం ఫొటో తీయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధరించాలన్నారు. కుటుంబ డిజిటల్ కార్డులపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబరు 3 నుంచి 7 వరకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలు, 238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలి. కొత్త సభ్యులకు జత చేసి, చనిపోయిన వారిని తొలగించాలి. పైలెట్ ప్రాజెక్టులో ఎదురైన వివరాలతో నివేదిక తయారు చేయాలి. కుటుంబ సభ్యుల వివరాల మార్పులు చేర్పుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేక, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 30:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకి బయల్దేరారు. ఇటీవల జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మంగళవారం ఆయన పరామర్శించనున్నారు. ఆ తర్వాత దిల్లీలోని పార్టీ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం తీసుకోవడం వెనక ఉన్న కారణాలను ఆయన అధిష్ఠానానికి వివరించే అవకాశముంది.

# మెట్రో ఆఫర్ గడువు మార్చి వరకు పొడిగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 30:** ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో రైలు గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రయాణికులకు అందిస్తున్న ఆఫర్లను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 2025 మార్చి 31 వరకు ఆఫర్లను పొడిగించినట్లు సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం అందిస్తున్న సూపర్ సేవర్-59, స్టూడెంట్ పాస్, సూపర్ సేవర్ ఆఫ్ పీక్ ఆఫర్లను పొడిగించింది. అక్టోబర్ 6 నుంచి నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్లలో నామమాత్రపు పార్కింగ్ ఫీజు వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల సౌలభ్యం, భద్రత కోసమే ఈ రుసుము వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మెట్రో ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు.

# ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఏలేటి మాట్లాడుతూ రైతులు ఓట్లేస్తే కాంగ్రెస్ గెలిచిందని గుర్తు చేశారు. రుణమాఫీ పూర్తిగా సాధ్యం కాదని తెలిసి కూడా కాంగ్రెస్ నేతలు హామీలు ఇచ్చారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని గతంలోనే చెప్పానని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే పూర్తిగా అమలు చేశారన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి అప్పట్లో కేసీఆర్ కూడా పూర్తి చేయలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి హామీని కూడా ఆయన నెరవేర్చలేదు. రూ.లక్ష రుణమాఫీకి రూ.24 వేల కోట్లు అవసరమైతే.. కేవలం రూ.14 వేల కోట్లు ఇచ్చారు. అని ఈటల అన్నారు.

# అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్స్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ.40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ.40వేలుకోట్లు. 50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ.1.50లక్షలకోట్ల ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి. దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ? చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా? అని అడుగుతున్నానన్నారు. మున్సిపల్ మంత్రిగా నేను ఎనిమిదేళ్లు పని చేశాను. కూల్చాల్సి వస్తే.. మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ ఆఫీస్‌ను. కమిషనర్ ఎక్కడ కుసున్నడో.. బుద్ధ భవన్ నాలామీదున్న ఉన్నది. దాంట్లోనే ఎలక్షన్ కమిషనర్ ఉన్నడు. హైడ్రా కమిషనర్ ఉన్నరు. అందులో ఉమెన్స్ కమిషన్ ఉన్నది. మొదట ఆ భవనం కూల్చాలి. రెండోది ఏ జీహెచ్ఎంసీ పర్మిషన్‌లు ఇస్తదో.. ఆ జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూల్చాలి. జీహెచ్ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది. మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఇక్కడి నుంచే మొదలిపెట్టాలి. నాకు తెలిసి సీఎంకి అవకాశం ఇస్తే.. కొత్తగా కట్టుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం కూలుస్తడు. ఆయనో లక్ష్యం పెట్టుకున్నడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా పెట్టుకున్నడు. సెక్రటేరియట్ చూడంగనే అందరికీ కేసీఆర్ గుర్తుకు వస్తడు. మొన్న గణపతి బొప్ప మోరియా అనుకుంటా వెళ్లారు. అక్కడికి రాంగనే కేసీఆర్ గుర్తుకు వచ్చిండు.. కేసీఆర్ పాటలు పెట్టంగనే ముఖ్యమంత్రికి ఇరిటేషన్ వస్తున్నది. మూసీ బాధితుల ఆక్రందనలు చేస్తున్నా.. ఇబ్బంది పడుతుంటే.. నిన్న మొన్నటి వరకు డైలాగ్‌లు కొట్టిన మీ అధినాయకులు ఎక్కడా? మీ రాహుల్ గాంధీ యేడీ? మీ ప్రియాంక గాంధీ ఎక్కడ? అని ప్రశ్నించారు. కాళేశ్వరం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఒక పంటకు 40లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు. పరిశ్రమలకు 10శాతం నీళ్లు వస్తాయి. హైదరాబాద్ మహానగరంతో పాటు వేలాది గ్రామాలకు తాగునీరు ఇచ్చే ప్రాజెక్టు. హైదరాబాద్ నెత్తిమీద శాశ్వతంగా ఒక కుండపెట్టినట్టే కరువు తీర్చే కల్పతురువు కాళేశ్వరం. కాళేశ్వరం కట్టం తర్వాత వరిసాగులో భారతదేశంలో తెలంగాణ టాప్. ఇది కాళేశ్వరం పుణ్యం కాదా? రూ.లక్షకోట్ల పెట్టుబడితో ఏం జరిగిందంటే.. తెలంగాణ వరిసాగులో టాప్‌గా నిలిచింది' అన్నారు. కాళేశ్వరంతో తాగునీటి సమస్య పోయింది. హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రానే రాదు. ఇప్పటికే మూసీ కింద ఉన్న ఆయకట్టు కాకుండా కొత్తగా ఏమన్న వస్తుందా? మూసీ ప్రాజెక్టులో రిజర్వాయర్ ఉన్నదా? పంప్ హౌస్ ఉన్నదా? అండర్‌గ్రౌండ్ టన్నెల్ ఉన్నదా? ఏం లేకున్నా రూ.1.50లక్షలకోట్లంటే స్కామ్ కాదా? అని తెలిపారు. థేమ్స్ నదికి కూడా ఖర్చుపెట్టింది దాదాపు రూ.40వేలకోట్లు. వీటన్నింటికంటే అద్భుతాన్ని ఆవిష్కరిస్తా నంటే.. రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంత? రాష్ట్ర ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఎంత? ఎవరి కోసం మూసీ ప్రాజెక్టు చేపడుతున్నవ్ చెప్పాలి. ఇంత వరకు రైతుబంధు దిక్కులేదు. కొత్త హామీలు కాదు.. ఇచ్చిన హామీలు ఏమాయ్యాయంటూ.. పెన్షన్లు ఎగ్గొట్టావంటే చెప్పేటోడు లేడు' కేటీఆర్ మండిపడ్డారు.వంద రోజుల్లో చేస్తామన్న పనులను 300 రోజులు దాటినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. వంద రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని పత్రికల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదన్నారు. మూసీ పరివాహక ప్రజల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తోన్న తీరు సరైంది కాదు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇళ్లకు పట్టాలు వచ్చాయని పలువురు ప్రజలు చెప్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకు చెప్తున్నారని పేదలు అడుగుతున్నారు. గతంలో 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. చెరువులకు హద్దులు ఎందుకు గుర్తించలేదన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని అన్నారు. ఇళు ్ల కట్టిస్తామన్నారు కానీ.. కూల్చుతామని ఎన్నికల ముందు చెప్పారా? సాగరహారం లాంటి ఉద్యమాలు మళ్లీ రావాల్సిన అవసరం ఉంది. ప్రజలు తిరగబడితే మంత్రులు ఊళ్లల్లో కూడా తిరగలేరు. పేద ప్రజల ఇళ్లను ఇలా కూల్చేస్తూ ఉంటే మేం చూస్తూ ఊరుకోం. ఇకపై బుల్డోజర్లకు భారాస నేతలు అడ్డుగా ఉంటారని కేటీఆర్ హెచ్చరించారు.

# ఏకశిలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

## - ముఖ్యఅతిథిగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ)సెప్టెంబర్ 30:** అయినవోలు మండలం ఖమ్మం హైవేలోని ఏకశిల సీబీఎస్ఈ అండ్ స్టేట్ స్కూల్ నందు రెండు వేయిల మందితో బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకశీల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి పాల్గొని అటు పిట్టమ్మ ఆయన సొంతంగా సంప్రదాయబద్ధంగా పెద్దగా అలంకరించిన బతుకమ్మలకు మరియు పాటలు పాడిన ఆడిన ఉత్తమ సమూహాలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అతి పెద్ద పండుగైన బతుకమ్మ విజయదశమి ముందస్తు తెలంగాణ ప్రజలకి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరించాక బతుకమ్మ పండుగ విశిష్టత దేశ వ్యాప్తమైందని బతుకమ్మ పండుగ ప్రత్యేకత మరియు విధి విధానాలను విద్యార్థులకు వివరించి. ఇది అందరు సోదరబాహంతో మరియు ప్రేమఅనురాగాలతో జరుపుకునే పండుగని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంస్థ మనవాలని ప్రకృతితో మామేకం చేయటమే ఈ పండుగ లక్ష్యమన్నారు. సాధారణంగా ఈ సమయంలో హానికారక దోమల వంటి కీటకాలను సహకరించడానికి బతుకమ్మలో ఉపయోగించే తంగేడు గుణుగు గుమ్మడి బీర తామర మే ఔషధ మొక్కల పూల నుండి వచ్చే మరియు నీటిలో వచ్చే విడుదలయ్యే రసాయనాల దహనం చేయటమే కాక సకల ఆరోగ్య సమస్యల నుండి రక్షించబడుతామని వితవు పలికారు. అనంతరం ఏకశిలా ప్రిన్సిపాల్ ఎండి బాబా మాట్లాడుతూ.. ముందస్తు బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. ఈ వేడుకల్లో ఏకశిల ఉపాధ్యాయినిలు విద్యార్థినిలు రంగు రంగుల సంప్రదాయక నూతన దుస్తులతో ప్రకృతి నుండి తెచ్చిన తీరక్క రంగు పువ్వులతో పేర్చిన అందమైన బతుకమ్మలు చేతబూని ఆట పాటలతో పాఠశాల పెద్దల్ని ఆహ్వానించి ఆస్సీ నుల్ని చేసి రూప దీపాలతో గౌరమ్మ సహిత భారీ బతుకమ్మను నిర్వహణ స్థలంలో నాటిన వెంపల చెట్టు మొదట పెట్టి ప్రకృతిని కంటికి రెప్పలా కాపాడుతామని తెలంగాణ సంప్రదాయాల్ని పాండిస్తామని వాగ్దానాలు చేసి పదునేనిమిది జట్టులుగా కూడి పురాతన సంప్రదాయ బతుకమ్మ పాటలతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయునిలు పాటల్ని పాడుతూ కోలాటం వేస్తూ శాస్త్రీయ సంప్రదాయ నృత్య రైతులతో ఆట పాటలతో బతుకమ్మ వేడుకలని అంగ రంగ వైభవంగా నిర్వహించారని అంటూ పేమట స్త్రీ బాలికలు గౌరమ్మకు నైవేద్యం పెట్టి పాఠశాల సిబ్బందికి మరియు విద్యార్థులకు ప్రసాదం వితరణ చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్, స్టాఫ్ ఈస్ చార్జీలు, సెలబ్రేషన్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



# దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకోకుండా సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారో లేదో తెలుసుకోకుండా ప్రకటన ఎలా చేస్తారంటూ ప్రశ్నించింది.కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచాలంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# జపాన్ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి.....



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 30:** వారం రోజుల అమెరికా పర్యటన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మూడు రోజుల పర్యటనకు జపాన్ చేరుకున్నారు. సోమవారం మధ్యాహ్నం హానిడా విమానాశ్రయంలో దిగిన ఆయనకు భారత రాయబార కార్యాలయ ప్రతినిధులు అజయ్ సేథి, మధుసూదన్, అమన్ ఆకాష్ ఆయనకు స్వాగతం పలికారు. ఆయనతోపాటు రాష్ట్ర బృందం లో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణ రావు, ఇంధన శాఖ కార్యదర్శి డి. రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి ఎన్ .బలరామ్ ఈ పర్యటన లో పాల్గొంటున్నారు.పర్యావరణహిత పరిశ్రమలు, అత్యాధునిక మైనింగ్ సంబంధిత టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటు తదితర అంశాల పరిశీలనకై ఈ బృందం జపాన్ లోని పలు ప్రముఖ పరిశ్రమలను సందర్శించడంతోపాటు వివిధ దిగ్గజ కంపెనీలతో సమావేశాలు నిర్వహించనున్నది.1వ తేదీ ఉదయం పెట్టుబడులతో వచ్చే కంపెనీల తో రౌండ్ టేబుల్ సమావేశం , వివిధ పారిశ్రామిక వేత్తల తో విడివిడిగా సమావేశాలు, అదే రోజు సాయంత్రం యమాంషి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ సందర్శన లో ఉప ముఖ్యమంత్రి పాల్గొంటారు. 2 వ తేదీన తోషిబా, కవాసాకి ,యాక్లహామ పరిశ్రమలను సందర్శిస్తారు. అదే రోజు రాత్రి ఒకాస చేరుకోని 3తేదీన పానాసోనిక్ హెడ్ క్వార్టర్స్ సందర్శిస్తారు.అనంతరం నాలుగో తేదీన రాష్ట్ర బృందం హైదరాబాద్ కు చేరుకోనుంది.

## ఎంఈఓకు ఘన సన్మానం..

**- పట్టుదలతో క్రమ శిక్షనతొ చదువుకోవాలి ...**



**తొలి అక్షరం/కేసముద్రం, సెప్టెంబర్ 30:** సోమవారం కేసముద్రం మండల నూతన మండల విద్యాధికారి కాలేరు యాదగిరి గారు పాఠశాల తనిఖీ లో బాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్ళ పూసపల్లి లో విద్యార్థులకు నిర్వహించిన నాస్ (నేషనల్ ఆచీవ్ మెంట్ సర్వే) ను పరిశీలించారు, ఈ సందర్భంగా యాదగిరి గారిని తాళ్ళ పూస పల్ల కోట కనకయ్య స్కూలు స్టాఫ్ శ్రీనివాస్ ,గోపి కృష్ణ, జావేద్,భార్గవ పి ఈ టి నసీరుద్దీన్ లు ఘనంగా సన్మానించారు,ఆయన కేస ముద్రం మండలం ను విద్యలో జిల్లా లో మొదటి స్థానం లో నిలపాలని కోరారు, ఎం ఈ ఓ యాదగిరి మాట్లాడుతూ తాళ్లపూసపల్లి విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్ లో 10/10 సాధించిన ప్రతి విద్యార్థికి రూ 1016. ఇస్తానని పట్టుదలతో క్రమ శిక్షనతొ చదువుకొవలని ఈ సందర్భంగా తెలిపారు, కెసముద్రం మండలం లో విద్యాభి వృద్ధికి కృషి చేస్తాను అని అన్నారు.

## సేంట్ మేరీ పాఠశాలలో ఘనంగా బతకమ్మ సంబరాలు



**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్ 30:** దంతాలపల్లి మండల కేంద్రంలో గల సేంట్ మేరీ పాఠశాలలో విద్యార్థులకు కొత్తదనం చూపిస్తు పండుగ, పండుగకు తనదైనా రీతిలో పిల్లలకు అవగాహన కోసం,ఆటపాటలు,నృత్యాలు చేపిస్తు ముందుకు దూసుకుపోతున్నారు.ఈ రోజుల్లో పిల్లలకి అవన్నీ గుర్తు తెచ్చేలా చేయిస్తున్న సేంట్ మేరీ పాఠశాల యాజమాన్యంను విద్యార్థి, విద్యార్థినుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆ పాఠశాల యాజమాన్యం పై ప్రశంసలు కురిపిస్తున్నారు కోలాటాలతో ఆటపాటలతో పిల్లలు పిల్లల తల్లిదండ్రులతో సహా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,పాఠశాల సిబ్బంది,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువకుల మరణం సాధారణమే...

**- ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరెటరీ రిపోర్ట్‌తో నిజా నిర్ధారణ: ఎస్సై మాలోతు సురేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 30:** మండలంలోని రామన్న గూడెంలో జూన్ 10న పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ముగ్గురు యువకులు అస్వస్థతకు గురైన ఘటనలో బోగోజు శ్రవణ్,ఎస్ కె రహీమ్ మృతి చెందటం తో మరణాలపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. పోలీస్ లు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వరంగల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరెటరీ యువకుల శరీరంలో ఎలాంటి విషపూరిత పదార్థాలు లేవని, సాదారణ మరణాలుగా నిర్ధారించారని ఎస్సై మాలోతు సురేష్ తెలిపారు.

## ఘనంగా అమీనాబాద్ సహకార సంఘ 69వ మహాసభ

**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 30:** మండలం అమీనాబాద్ గ్రామ పరిధిలోని సహకార సంఘంలో సోమవారం నాడు 69వ మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ మురారి రవి సిఇఓ పులి రమేష్ సహకార సంఘం సిబ్బంది వినయ్, అశోక్ మరియు డైరెక్టర్స్ పెండ్లి మల్లయ్య హుస్సేన్ మాదారపూ నరసయ్య, అనుముల ఏకాంతం,దొంతర బోయిన కొమ్మలు,మొగిలి వెంకట్ రెడ్డి ,గడ్డల స్వరూప, ముసుకు కాంతమ్మ,ముస్కుఐలయ్య ,అనుముల రవి మల్లాడి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ...

**- స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించిన ఏబీవీపీ నాయకులు**



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 30:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ వేడుకల్లో పట్టణంలోని పలు పాఠశాలల,కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బతుకమ్మలను పేర్చి సంబురాలు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ అని, బతుకమ్మ ఉత్సవాల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో,ప్రతీ ఒక్కరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా చాలా ఉత్సాహంగా జరుపుకునే సాంప్రదాయం ఉంది అని తెలిపారు.నిజాం విముక్తి పోరాటంలో బతుకమ్మ ఉత్సవాలు ప్రజలకు పోరాట వేదికగా మారి సమైక్యంగా పోరాటం చేసేందుకు ఎంతో దోహదం చేసింది అని తెలిపారు. తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన ప్రతీ పోరాటం లో కీలక భూమిక పోషించిన బతుకమ్మ విశిష్టత ను నేటి తరం విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేసేందుకు ఏబీవీపి ఈ బతుకమ్మ ఉత్సవాలను ఏర్పాటు చేస్తున్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవిపి పూర్వ రాష్ట్ర నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, కాగు నవీన్,రాజ్ కుమార్,సంతోష్,నూకల నవీన్, మహేష్,సాయి, గణేష్,రవి,విక్కి, సంతోష్, శ్రీనాథ్, మౌనిక,స్వప్న,మమత, అఖిల,పావని, నళిని నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయడంలో ప్రభుత్వం విఫలం

**- ప్రజా ప్రభుత్వంలో పేద,మధ్య తరగతి విద్యార్థులకు అందనీ నాణ్యమైన విద్య**




**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 30:** మండల కేంద్రంలోని అలంకానిపేట జడ్పీ.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సురేష్ యాదవ్ ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లా దుతూ..పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతి అవసరాలు కూడా లేనటువంటి పరిస్థితుల్లో ఉన్నారు విద్యార్థులు బోధనా సమయంలో కూర్చోవడానికి సరైన బల్లలు లేవు అలాగే పాఠశాలలో ఇప్పటి వరకు ప్రధాన ఉపాధ్యాయులు లేక పోవడం అంతేకాకుండా పాఠశాలకి పి ఈ టి పొజిషన్ ఉన్నప్పటికీ పీఈటీని నియమించకపోవడంచాలాబాధాకరమని తెలియజేశాను అంతేకాకుండా ప్రభుత్వ విద్యా బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్న మాట అవాస్తవంగా ఉందని దానికి సంబంధించినటువంటి ఏ ఒక్క పనిని కూడా పూర్తిగా చేయలేని స్థితిలో ప్రభుత్వము ఉందని ప్రభుత్వ పాఠ శాలల్లో చదివేటువంటి విద్యార్థులు కేవలం పేద మధ్య తరగతి కుటుంబం కుటుంబీకులే ఎక్కువగా ఉంటారని కనీసం వారికి విద్య అవకాశాలను కూడా సరిగా అందించలేని అసమర్థ ప్రభుత్వం ఉందని వారు విమర్శించారు కాబట్టి ఇప్పటికైనా స్పందించి సంబంధిత శాఖ అధికారులు అలంకనీపేట ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సమస్యల పై దృష్టిని కేంద్రీకృతం చేసి సమస్యలను సరిచేసి పేద మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందే విధంగా చేయాలని వారు కోరారు.

## బతుకమ్మ విగ్రహానికి భూమి పూజ

**- ముఖ్యఅతిథిగా పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 30:** మండల కేంద్రంలో ని చంద్రుగొండ గ్రామంలో బతుకమ్మ విగ్రహానికి భూమి పూజ చేసిన బతుకమ్మ విగ్రహ దాత పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ మాజీ జెడ్పిటిసి బక్కి కవిత రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరు సాయి కృష్ణ కేవీ సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి మామిళ్ల మల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బక్కి నరేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్ కాంగ్రెస్ నాయకులు తంశెట్టి సాంబయ్య వడ్డే సురేష్ నల్లపు రాజేందర్ బక్కి కుమారస్వామి కొండ్ర కట్టయ్య కొమ్మల చిన్నారి భువనగిరి ఉప్పలయ్య మామిళ్ల చిన్న మల్లారెడ్డి బత్తిని సమ్మయ్య కంకణాల మహేందర్ దాసరి సంపత్ వదిల్ల సురేష్ కుమార్ స్వామి సంఘని మధు పోకల ముని సంఘని ప్రకాష్ మంచాల యోగి మహిళా సంఘం నాయకులు మరియుతదితరులు పాల్గొన్నారు.ద

## మా ఊరికి ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించండి

**- మాజి యంపిటీసి రమ బాయి రాథోడ్**



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 30:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని యెల్లాయిగూడెం గ్రామ ప్రజల ప్రయాణ సౌకర్యార్థం కొరకు నియోజకవర్గఎంఎల్ ఏ మాధవరెడ్డి ఆదేశాల మేరకు బస్ సౌకర్యం కల్పించాలని సంబంధిత ఆర్టీసీ డిపో అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది.నర్సంపేట నుండివయా జల్లి ఎల్లాయిగూడ,చేరువుకొమ్ముతండ ,పదహారుచింతలతండ ,మాణిక్యం తండ గ్రామాల ప్రజలకు చదువుకొనే విద్యార్థులకు నిత్య అవసరాలకు నర్సంపేట కు వెళ్లి రావాలంటే బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడ్తున్నారు. కావున మా గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు .ఇట్టి కార్యక్రమం లో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ,మాజి ఎంపీటీసీ రమ బాయి రాథోడ్ తో పాటు మాజి ఉపసర్పంచ్ మోహన్ నాయక్ ,సుఖ్య నాయక్ ,శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## గ్రామ గౌడ సంఘం సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎన్నిక

**- రెండోసారి ఏకగ్రీవంగా సొసైటీ అధ్యక్షులుగా గాడిపెల్లి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గండి ప్రభాకర్**



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 30:** మండల కేంద్రంలో ఆదివారం గ్రామ గౌడ సంఘం సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు ఎన్నిక జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే అధ్యక్షులు ఎన్నికల్లో రెండవసారి ఏకగ్రీవంగా గ్రామ గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులుగా గాడిపెల్లి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గండి ప్రభాకర్ లను ఎన్నుకున్నారు. తదనంతరం కంఠమహేశ్వర స్వామి వద్ద పాలు పొంగిచ్చి టెంకాయ సమర్పించుకొని అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. కంఠమహేశ్వర స్వామి వద్ద ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులంటే అందరూ ఏకదాటిపై ఒకే మాటపై నిలబడే వ్యక్తులని కొనియాడారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గౌడ్ అన్నల ఓట్లు ఎంత కీలకమో సీఎం రేవంత్ నోటిమాట విన్నామని గౌడలను గుర్తించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ్ అన్నలకు ఇప్పటికే సేఫ్టీ మోకులు మంజూరు చేసేందుకు సిద్ధమైందన్నారు. మరికొన్ని రోజుల్లో టూ వీలర్ మోటార్ సైకిళ్ళు మరియు సభ్యత్వాలు, 50 సంవత్సరాలు దాటినా గీతా కార్మికులకు పెన్షన్లు రాని వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని వారు కోరారు. ప్రమాదవశాస్తూ గౌడ్ అన్నలు తాడి చెట్టు పైనుంచి పడితే కుటుంబానికి ఆర్థిక సాయంగా పది లక్షల రూపాయలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు అని కోరారు.సాక్షి స్టాప్ రిపోర్టర్ ఈరగాని బిక్షం, ఈరగని ముత్తయ్య, మొగలగాని పురుషోత్తం,వేముల ముత్తయ్య, గండి శ్యామసుందర్, గండి సతీష్, పూజారి నరసయ్య, ఈరగాని నరసయ్య, గంధసిరి రమేష్, వడ్లకొండ యాకయ్య, దోమల సత్యనారాయణ, వడ్లకొండ నారాయణ, దుబ్బాకుల కొమరయ్య పాల్గొన్నారు.

## గీత కార్మికులకు కాటమయ్య రక్షణ సేఫ్టీ మోకు శిక్షణ ..



**తొలి అక్షరం/కేసముద్రం, సెప్టెంబర్ 30:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణల్లి గ్రామం మరియు కల్వవ గ్రామం కేసముద్రం మండల రెండు గ్రామాల గీత కార్మికులకు ఈరోజు కాటమయ్య రక్షణ రక్షణ కవచం సేఫ్టీ మోకు శిక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి ఎక్సైజ్ సిబ్బంది మహబూబాబాద్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు యమగాని వెంకన్న కోఆర్డినేటర్ గౌని వెంకన్న ఉపాధ్యక్షులు మోడెం వెంకటేశ్వర్లు మండల అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య సొసైటీ అధ్యక్షులు గంధం వెంకన్న వరంగంటి వెంకన్న సారు కొల్ల గౌడ్ గంధం సంతోష్ కుమార్ సొసైటీ కమిటీ సభ్యులు గంగాపురపు వెంకన్న విజేందర్ గంధసిరి వెంకన్న విజేందర్ యాకంభ్రం గౌడ సంఘ కోశాధికారి కందల రమేష్ మారగాని ఏకాంబరం గంధం వెంకటాద్రి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏకశిలా ప్రాధమిక ఉన్నంత పాఠశాలలో ఘనంగా బతకమ్మ సంబరాలు




**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్ 30:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంపెద్ద ముప్పారం గ్రామంలో ఏకశిలా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏ పండుగైనా ఒక కొత్త రీతిలో విద్యార్థులకు కొత్తదనం చూపిస్తున్న కలలు నృత్యాలు పండుగలు కనుమరుగైపోతున్న ఈ రోజుల్లో పిల్లలకి అవన్నీ గుర్తు తెచ్చేలా చేయిస్తున్న ప్రధానోపాధ్యాయులుకాటి రాములు ని విద్యార్థినుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆ పాఠశాలని ప్రశంసలు కురిపిస్తున్నారు కోలాటాలతో ఆటపాటలతో పిల్లలు పిల్లల తల్లిదండ్రులతో సహా పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులుకాటి రాములు ఉపాధ్యాయులు వెంకన్న, సరిత, స్వప్న, సులోచన, సుమలత, గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి: మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి....



**తొలి అక్షరం/కేసముద్రం, సెప్టెంబర్ 30:** కేసముద్రం మండలం కల్వల టి.ఎస్ మోడల్ స్కూల్ నందు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసి నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను ఆహ్వానించి పాఠశాలకు ఏలోటు వచ్చిన. నేనున్నాను మీకు అని విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఉన్నత స్థాయికి రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బదిలీపై వెళుతున్న ప్రిన్సిపాల్ రవి పదవి చేపట్టిన నవీన్ కుమార్లను శాల్వాతో సన్మానం చేసినారు. అనంతరం పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ లింగాల పిచ్చయ్య మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా నేను మీకు ముందుంటా పని మీ చదువు కొరకు ఎలాంటి సహాయం అయినా అందిస్తానని అన్నారు , ఈ కార్యక్రమంలో గండి శీను బాలకృష్ణారెడ్డి రవి ఉపాధ్యాయులు నరసయ్య లలిత సోమయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- ప్రత్యేక అధికారులు విద్యా, వైద్యం,శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, క్రమం తప్పకుండా వసతి గృహాల సందర్శన, తనిఖీలు చేయాలి - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్, సెప్టెంబర్ 30:** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని గుర్తించి నిజమైన పేద లబ్ధిదారులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు, ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం కలెక్టరేట్ 14, డిఆర్డిఓ 14, ఎస్టీ వెల్ఫేర్ 9, తహసిల్దార్ మరిపెడ 8, కేసముద్రం 6, డిపిఆర్ఓ 6, ఎస్సీ కార్పొరేషన్ 5, ఆర్డీవో మహబూబాబాద్, 5, పోలీస్ 4, వైద్య ఆరోగ్యశాఖ 4, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు (131) అందాయని, సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందని తెలిపారు,అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన పరిష్కారం, మండలాల ప్రత్యేక అధికారులతో విద్యా, వైద్యం, సానిటేషన్, వసతి గృహాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సానిటేషన్, వైద్యం, విద్య వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,క్షేత్రస్థాయిలో వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తనిఖీ నిర్వహించాలన్నారు, విద్యాసంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనలతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు,ప్రతి విభాగం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డిఆర్డిఓ మదన్మోహన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ం

# బీఆరెస్‌కు మహిళలని గౌరవించే సంస్కృతి లేదు...

- పది సంవత్సరాలలో మహిళలకు ఏనాడు గౌరవించలేదు
- మహిళా మంత్రి అని చూడకుండా కొండ సురేఖ గారిని అవమానిస్తారా
- మీ తల్లిదండ్రులు మీకు ఇదే నేర్పిన సంస్కృతినా
- బిఆరెస్ సోషల్ మీడియాపై కేసు నమోదు చేయాలి
- రాజకీయ లబ్ధి కోసం ఇంత నీచానికి దిగజార్చుతరా
- బిఆరెస్ మహిళా నాయకులు దీనిని సమర్థిస్తారా
- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్



**తొలి అక్షరం/సిద్ధిపేట, సెప్టెంబర్ 30 :** బీఆరెస్ పార్టీ నాయకులకు మహిళలని గౌరవించే సంస్కృతి లేదని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మండిపడ్డారు. సిద్ధిపేట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలలో మహిళలను అనిచి వేశారని అన్నారు. రాష్ట్రంలో మహిళలు యువతులపై అత్యాచారాలు జరిగినా పట్టించుకున్నా పాపాన పోలేదని అన్నారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ పై బిఆరెస్ నాయకులు దానిని తప్పుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో మహిళల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారని మండి పడ్డారు. టిఆర్ఎస్ సోషల్ మీడియాపై కేసు నమోదు చేసి మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన వారిపై నాన్ బై లేబుల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. మహిళ అని చూడకుండా సోషల్ మీడియాలో మంత్రి కొండ సురేఖ పై అవమానించిన వారికి వారి తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం ఇదేనా అని అన్నారు. తెలంగాణలో మహిళలను గౌరవించే సంస్కృతి ఉందని దానిని టిఆర్ఎస్ నాయకులు మరిచిపోయి పశువుల్లాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ఓపిక సహనం నశించిపోయాయని రాజకీయ లబ్ధికోసం మరింత నిజానికి దిగజారుతార అని మండిపడ్డారు. మహిళలపై టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో చేసిన ప్రచారంపై టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు సమర్థిస్తారా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన కాంగ్రెస్ గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాషాథ్. పయ్యావుల నర్సింగ్ యాదవ్ నాజ్జులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హైస్కూల్ విద్యార్థులు ఎంపిక: ఎంఈఓ కోడెపాక రఘుపతి




**తొలి అక్షరం/చిట్యాల, సెప్టెంబర్ 30:** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చిట్యాల హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు చదువు విద్యార్థులకు రెండు కళ్ళలాంటివని అన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి మాట్లాడుతూ భూపాలపల్లి లో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరిచి అండర్ - 14 విభాగంలో ఓ రామ్ చరణ్ షాట్ పుట్ రన్నింగ్, అండర్ - 18 విభాగంలో ఎం సాయి చరణ్ షాట్ పుట్ అండర్ ఈనెల 7 8 తేదీలలో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరగబోయే జూనియర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరాం రఘుపతి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడల్లో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి బి రాజమౌళి సరళ దేవి నీలిమ రెడ్డి విజయలక్ష్మి సుజాత రామనారాయణ ఉస్మానాలి గడ్డం శంకర్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి బుజ్జమ్మ లలిత తదితరులు విద్యార్థులను అభినందించారు.

# మండల కేంద్రంలో పాఠశాలల ఆకస్మిక తనిఖీలు

**- ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరి పాటించాలి**
**- ఎఫ్.ఏ 1 , ఎఫ్ ఏ.2ఫార్మేట్లను త్వరగా అప్లోడ్ చేయాలి.**
**- సెలవుల్లో ప్రత్యేక తరగతుల బోధన నిర్వహించకూడదు**
**- బైరి సరళ మండల విద్యాశాఖాధికారి**



**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 30:** చెన్నారావుపేట మండలంలోని పలు పాఠశాలలను మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.మండలం లోని గుడ్ షెప్పర్డ్ హైస్కూల్,ప్రాథమిక పాఠశాల పాపయ్యపేట , హైస్కూల్. పాపయ్యపేట, పాఠశాలలను సందర్శించడం జరిగింది.ఈ ఈ కార్యక్రమంలో భాగంగా గుడ్ షెప్పర్డ్ ప్రైవేట్ పాఠశాల యొక్క గుర్తింపు పత్రాలను మరియు సెక్షన్ గుర్తింపుపత్రాలనుమరియుపాఠశాలలోని విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.అలాగే యూ డైస్,ఫార్మాట్, నుఎం.ఆర్.సి. కార్యాలయంలో అందించాలని మరియు ఫార్మటివ్ 1, 2 రిజల్ట్‌ను ఆన్లైన్‌లో త్వరగా అప్లోడ్ చేయాలని తెలిపారు.రాష్ట్ర విద్యా శాఖ వారి ఆదేశాలను పాటించాలని సెలవులలో పాఠశాలను నడుపకూడదు అని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులుకు న్యాస్ మోక్ టెస్ట్ రిజల్ట్ ను ,ఫార్మటివ్ 1, 2 టెస్ట్ ల మార్కులను త్వరగా అప్లోడ్ చేయాలని తెలిపారు.యూ డైస్ ఫార్మాట్స్, సెప్టెంబర్ మాసం మధ్యాహ్న భోజన రిపోర్ట్స్ లను ఎం.ఆర్.సి కార్యాలయంలో అందించాలని సూచించారు. ఉపాధ్యాయుల అభ్యసన సామర్థ్యం లను పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర రావు, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, కుమారస్వామి, శాంతామేరీ, శ్రావణ్,రవీందర్, యాకుబ్,శేఖర్ బాబు మరియు సిఆర్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్థిక చేయూత

- **కడియం ఫౌండేషన్ ద్వారా 35వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కడియం**



**తొలి అక్షరం/హనుమకొండ, సెప్టెంబర్ 30:** చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కుసుమ శ్రీవల్లి కి ఇంజినీరింగ్ చదవడానికి సరైన ఆర్థిక స్తొమత లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి వెళ్ళగానే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థిని చదువుకు అవసరమైన కళాశాల ఫీజును కడియం ఫౌండేషన్ ద్వారా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు గతంలో బీటెక్ మొదటి సంవత్సరం కళాశాల ఫీజు రూ. 35వేల రూపాయలు అందజేశారు. ఇప్పుడు బీటెక్ రెండవ సంవత్సరానికి సంబంధించిన కళాశాల ఫీజు ను విద్యార్థిని శ్రీవల్లి కి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తమ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని తన చదువుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి, కడియం ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సహకార సంఘం మార్ట్‌నీ ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, టేస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు

**తొలి అక్షరం/హనుమకొండ, సెప్టెంబర్ 30:** రైతు సేవా సహకార సంఘం నందనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్ (FSCS మార్ట్)ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ప్రారంభించారు. అనంతరం నందనం రైతు సేవా సహకార సంఘం యొక్క 52 వ మహాజన సభ లో అద్యక్షులు రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నందనం సొసైటీ మా సంఘ డైరెక్టర్లు, రైతుల సహకారాలతో లాభాల బాటలో నడుస్తుందనీ ఇప్పటికే ఐనవోలు ప్రారంభించిన మార్ట్ ఎంతో విజయవంతంగా నడుస్తుందని నగరానికి దీటుగా గ్రామమలలో రూరల్ మార్ట్ నడవలనే ఉద్దేశంతో సోమవారం నందనం రైతు సేవా సహకార సంఘం లో మార్ట్ నీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత రైతుల సహకారాలతో రైతులకు అన్నిరకాల సేవలందిస్తూ సంఘం ఉమ్మడి జిల్లాలో ఉన్నత ప్రాధాన్యం సంతరించుకుని ముందుకు సాగడమే లక్ష్యం గా పనిచేస్తున్నామని తెలిపారు. అనంతరం నందనం సొసైటి పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 7 మంది రైతులకు కర్షక మిత్ర లోన్ 56 లక్షల రూపాయల చెక్కులను రవీందర్ రావు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, డైరెక్టర్లు బొమ్మినెనీ బుచ్చి రెడ్డి,బిర్రు పద్మ, కళకొట్ల ఏలేంద్ర, మాదారపు సంపత్ రావు, పూజారి రామచంద్రం, మోటే చిరంజీవి, రాజరపు కుమార్, సీఈఓ సంపత్,ఐనవోలు డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శ్రావణ్, నోడల్ అధికారి సునీల్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.









# ఆలూరి కరుణమ్మ జాతీయ అవార్డు గ్రహీత డా. ఎన్.ఇందిర



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్30:** ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఆలూరి కరుణమ్మ జాతీయ అవార్డుల కార్యక్రమం లో సంఘ సేవకు రాలు రొమాంటిక్ సింగర్ ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. ఎన్.ఇందిర కి సామాజిక సేవల విభాగం లో అవార్డు ను సినీ నటుడు విజయ భాస్కర్, సిటీ సివిల్ కోర్ట్ సీనియర్ సూప రింటెండెంట్ డా.అంజనీ కుమారి,సినీ డైరెక్టర్ డా. శ్రీకాంత్ రెడ్డి,కవి,రచయిత,విమర్శకులు డా.రామకృష్ణ చంద్రమౌళి చేతుల మీదుగా అందజేశారు.అవార్డు గ్రహీత డా.ఇందిర మా ట్లాడుతూ....అవార్డు మరింత భాధ్యత ను పెంచిందని తనవంతు సహకారం పేదలకు,నిరాశ్రయులకు చదువు కోవడానికి ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు అందజేస్తానని తెలిపారు.

# ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ డా. కడియం కావ్య





**తొలి అక్షరం/హనుమకొండ, సెప్టెంబర్ 30:** ఐనవోలులోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎంపీ కి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆపేక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ ఈవో నాగేశ్వర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో టీం మేనేజర్‌గా ఎంపికైన ఆడెపు విష్ణు

**తొలి అక్షరం/గంగాధర, సెప్టెంబర్30:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లో ఈనెల 19న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన 15వ జాతీయ కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని టీం మేనేజర్ గా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆడెపు విష్ణు ఎంపికైన నట్లు తెలిపారు. కాగా కరాటే మాస్టర్ గా నరేంద్ర విద్యాలయం హై స్కూల్ లక్ష్మీదేవిపల్లి విద్యార్థుల కు కరాటే కోచ్ గా పనిచేస్తున్నందున పాఠశాల యాజమాన్యం జి.రాజేశం, గోపాల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో కోచ్ గా పనిచేస్తూ టీం మేనేజర్ గా ఎంపికై నందుకు హర్షం వ్యక్తం చేశారు. కాగా వాసవి విద్యాలయం నాచుపల్లి ప్రిన్సిపల్ సతీష్ అభినందిస్తూ సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జిఎం అక్బర్, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ వన్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం...

**తొలి అక్షరం/అదిలాబాద్ జిల్లా, సెప్టెంబర్ 30 :** కరీంనగర్ జిల్లా నివాసి జిఎం అక్బర్, ఎమ్మెస్సీ ల్యాబ్ టెక్నీషియన్ (Gr-1) గత 33 సంవత్సరాలుగా పలు జిల్లాలలో సేవలందించారు.గతంలో కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి హెడ్ క్వార్టర్స్ లో దీర్ఘ కాలంగా తన వృత్తితో సేవలం దించినారు. ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాలుగా ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజిలో విద్యార్థులకు శిక్షణ అందిస్తూ డాక్టర్ల మన్నేలను పొంది ఎందరో విద్యార్థులకు శిక్షణ అందించారు. ఈ రోజు సోమవారము 30-09-2024 నాడు డాక్టర్ జై సింగ్ రాథోడ్, డైరెక్టర్ ఆఫ్ రిమ్స్ మెడికల్ కాలేజి హయాంలో వారికి పూల గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఆఫీస్ స్టాఫ్ మరియు టీచింగ్ స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

# సెహ్వాగ్ రికార్డ్ గల్లంతు చేసిన యశస్వి జైస్వాల్



కాన్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ విజృంభిస్తోంది. నాలుగో రోజు తొలి ఇన్నింగ్‌లో అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగింది. తొలుత ప్రత్యర్థిని 233 పరుగులకే కుప్పకూల్చింది. అనంతరం బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపిస్తోంది. టీమిండియా బౌలర్ల ధాటికి బంగ్లా బ్యాటర్లెవరూ నిలవలేకపోయారు.. ఒక్క మొమినుల్ హక్ మినహా. టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన హక్.. ఒక సిక్సర్, 17 బౌండరీలో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 107 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మిగలిన బ్యాటర్లెవరూ కూడా భారీ స్కోర్ చేయడంలో ఘోరంగా విఫలం అయ్యారు. ఓపెనర్ జకీర్ హసన్ డకౌట్ అయ్యాడు. మరో ఓపెనర్ షద్మన్ ఇస్లాం– 24, కేప్టెన్ నాజ్ముల్ హొస్సేన్ శాంటో– 31, ముష్ఫికర్ రహీం– 11, షకీబల్ హసన్– 9, లిట్టన్ దాస్– 13, మెహదీ హసన్ మిర్జా– 20, తైజుల్ ఇస్లాం– 5, హసన్ మహమూద్– 1, ఖలేద్ అహ్మద్ డకౌట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా దుమ్ము రేపింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ భారీ షాట్లతో బంగ్లాదేశ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. రోహిత్ శర్మ తాను ఎదుర్కొన్న తొలి రెండు బంతులను సిక్సర్లుగా మలచడం అద్భుతః అనిపించింది. 11 బంతుల్లో మూడు భారీ సిక్సర్లు, ఒక ఫోర్‌తో 23 పరుగులు చేశాడు రోహిత్. ఎక్కువ సేపు క్రీజ్‌లో నిల్చోలేకపోయాడు. హసన్ మీర్జా బౌలింగ్‌లో మెహదీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. దీనితో 76 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది భారత్. ఈ మ్యాచ్‌లో ఓ అరుదైన రికార్డును నెలకొల్పింది రోహిత్ శర్మ– యశస్వి జైస్వాల్ జోడి. టెస్టు మ్యాచ్‌లల్లో శరవేగంగా 50 పరుగులను జోడించారు. వారిద్దరి సునామీ ఇన్నింగ్‌కు మూడు ఓవర్లల్లోనే 50 పరుగుల మార్క్‌ను అందుకుంది టీమిండియా. ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఏ టీమ్ అయినా ఇంత వేగంగా 50 పరుగులు చేయడం ఇదే తొలిసారి. గతంలో 26 బంతులకు ఇంగ్లాండ్ 50 పరుగులు చేసింది. ఇప్పుడది మరుగునపడింది. ఇదే మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ తన పేరు మీద మరో సరికొత్త రికార్డును లిఖించుకున్నాడు. శరవేగంగా హాఫ్ సెంచరీ చేశాడు. దీనికోసం అతను ఆడిన బంతులు 31. 31 బంతుల్లో 50 పరుగులు చేసిన మూడో టీమిండియా బ్యాటర్ అతనే. అతని కంటే ముందు వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ 28 బంతుల్లో, లెజెండరీ ఆల్‌రౌండర్ కపిల్ దేవ్ 30 బంతుల్లో టెస్టుల్లో అర్ధసెంచరీ అందుకున్నారు. ఈ క్రమంలో మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ రికార్డును తుడిచిపెట్టాడు జైస్వాల్. గతంలో 32 బంతుల్లో 50 పరుగులు చేశాడు సెహ్వాగ్. ఇప్పుడది కనుమరుగైంది. ఇదివరకు ఆల్‌రౌండర్ శార్దుల్ ఠాకూర్ కూడా 31 బంతుల్లోనే 50 పరుగులు చేసిన టీమిండియా బ్యాటర్ల జాబితాలో ఉన్నాడు.

# టెస్టుల్లో ఫాస్టెస్ట్ సెంచరీతో చరిత్ర సృష్టించిన భారత్



టెస్టుల్లో టీమ్‌ఇండియా అరుదైన ఘనత సాధించింది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక వేగంగా 100 పరుగులు చేసిన జట్టుగా చరిత్ర సృష్టించింది. కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఈ ఘనత సాధించింది. 10.1 ఓవర్లలోనే (61 బంతుల్లోనే) జట్టు స్కోరు 100 పరుగులు దాటింది. కాగా.. గతంలో ఈ రికార్డు టీమ్‌ఇండియా పేరిటే ఉండడం విశేషం. 2023లో పోర్ట్ ఆఫ్ స్పెయిన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు మ్యాచులో భారత్ 12.2 ఓవర్లలో 100 పరుగులు సాధించింది. కాగా బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు కుప్పకూలింది. బంగ్లా బ్యాటర్లలో మోమినుల్ హక్ (107 నాటౌట్ ) శతకంతో చెలరేగాడు. భారత బౌలర్లలో బుమ్రా మూడు వికెట్లు తీశాడు. సిరాజ్, అశ్విన్, ఆకాశ్ దీప్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. రవీంద్ర జడేజా ఓ వికెట్ సాధించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ దంచి కొడుతోంది. ఓపెనర్ రోహిత్ శర్మ 11 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్ల సాయంతో 23 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (49 బంతుల్లో 72) మెరుపు హాఫ్ సెంచరీ చేయగా గిల్ (19 బంతుల్లో 26) దూకుడుగా ఆడుతున్నారు. ప్రస్తుతం భారత్ 13 ఓవర్లలో వికెట్ నష్టానికి 123 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ స్కోరుకు ఇంకా 110 పరుగుల వెనుకబడి ఉంది.

# హార్దిక్ ఫుల్‌టాస్ వేస్తాడని అనుకోలేదు: డేవిడ్ మిల్లర్





17 ఏళ్ల నిరీక్షణకు ఆ మ్యాచ్‌తో భారత్ తెరదించితే.. ప్రత్యర్థి దక్షిణాఫ్రికాకు మాత్రం అది చేదు అనుభవం మిగిల్చింది. చివరివరకూ విజయం కోసం ఇరు జట్లూ పోరాడాయి. చివరికి టీమ్‌ఇండియా టీ20 ప్రపంచకప్‌ను రెండోసారి సగర్వంగా అందుకొంది. ఫైనల్ ఓవర్‌లో 16 పరుగులు అవసరం కాగా.. క్రీజ్‌లో డేవిడ్ మిల్లర్ వంటి భారీ హిట్టర్ ఉన్నాడు. ఆఖరి ఓవర్‌ను హార్దిక్ పాండ్య వేశాడు. తొలి బంతిని ఫుల్‌టాస్‌గా వేయడంతో సిక్స్ కొట్టేద్దామని మిల్లర్ భావించాడు. కానీ, సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో సఫారీ జట్టుకు ఓటమి తప్పలేదు. ఆ క్యాచ్‌తో మ్యాచ్ తలకిందులైందని బాధపడిన మిల్లర్ ఓ దశలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికేస్తాడని వార్తలూ వచ్చాయి. తన వల్లే దేశం తలదించుకొనే పరిస్థితికి వచ్చిందని అప్పుడు పేర్కొన్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో హార్దిక్ బౌలింగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'గేమ్ ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటుంది. ఆ రోజు హార్దిక్‌పాండ్య వేసిన బంతిని కొట్టే క్రమంలో విభిన్నంగా ఏమీ చేయలేదు. నా టైమింగ్ కూడా బాగానే ఉందనిపించింది. అసలు అతడు అలాంటి ఫుల్‌టాస్ వేస్తాడని అస్సలు ఊహించలేదు. ఫుల్‌టాస్ పడితే ఎలా ఆడాలనే దాని గురించి ప్రాక్టీస్ చేశా. కొన్నిసార్లు మనం అనుకున్నట్లుగా జరగదు. కొద్ది తేడాతో మ్యాచ్‌ను కోల్పోవడం తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తుంది. ఫైనల్‌లో చాలా పోటీ ఉంటుందని తెలుసు. ఆ బంతి సిక్స్‌గా వెళ్లిపోతే మాత్రం మ్యాచ్ మా పక్షం అయిపోయేది. ప్లేయర్లంతా తీవ్రంగా నిరాశపడ్డారు. జట్టును గెలిపించాల్సిన బాధ్యత నాపై ఉంది. కానీ, దానిని పూర్తి చేయలేకపోయా" అని మిల్లర్ వ్యాఖ్యానించాడు.

# ప్రపంచ క్రికెట్‌లో ఏకైక బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్!

చెపాక్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన రవిచంద్రన్ అశ్విన్.. కాన్పూర్ టెస్టులోనూ చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్‌లో 15 ఓవర్లలో 45 రన్స్ ఇచ్చి రెండు వికెట్స్ పడగొట్టాడు. దీంతో వరుసగా మూడు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) సైకిళ్లలో 50 ప్లస్ వికెట్లు తీసిన ఏకైక బౌలర్‌గా యాష్ నిలిచాడు. డబ్ల్యూటీసీ 2023–25లో ఇప్పటివరకు 50 వికెట్లు తీసిన అశ్విన్.. డబ్ల్యూటీసీ 2019–21 సీజన్‌లో 71 వికెట్లు, 2021–23 సీజన్‌లో 61 వికెట్లు పడగొట్టాడు. టెస్టు ర్యాంకుల్లో అగ్రస్థానంలో ఉన్న ఆర్ అశ్విన్ ముంగిట మరికొన్ని రికార్డులు ఉన్నాయి. టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటివరకు యాష్ 182 వికెట్స్ తీశాడు. మరో ఆరు తీస్తే ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లైయన్ (187)ను అధిగమిస్తాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా పేసర్ పాట్ కమిన్స్ 175 వికెట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. మరో రెండు వికెట్లు తీస్తే.. 2023–25లో అగ్రస్థానంలో ఉన్న జోష్ హేజిల్‌వుడ్ (51) దాటేస్తాడు. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీసుల్లో అశ్విన్ 31 వికెట్లు తీశాడు. టీమిండియా మాజీ పేసర్ జహీర్ ఖాన్ కూడా 31 వికెట్లు పడగొట్టాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ తీస్తే.. యాష్ అగ్రస్థానంలోకి వస్తాడు.



# టెస్ట్ మ్యాచ్‌ని టీ20గా మార్చేశారు



టెస్ట్ ఫార్మెట్ కు ఓ లెక్క ఉంటుంది. నెమ్మదిగా, నిదానంగా, క్లాస్ టచ్‌తో ఆడడమే టెస్ట్ మ్యాచ్. అయితే ఈ టెస్ట్ మ్యాచ్‌ని టీ ట్వంటీ గా మార్చేశారు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్. కేవలం 3 ఓవర్లలో 51 పరుగులు పిండుకొన్నారు. సిక్సులు, ఫోర్లతో స్టేడియాన్ని హోరెత్తించారు. చూస్తోంది టెస్ట్ మ్యాచా, టీ 20నా? అనే సందేహాన్ని రేకెత్తించారు. బంగ్లాదేశ్ తో జరుగుతున్న రెండో టెస్ట్ దాదాపుగా వర్షార్పణమైందని క్రికెట్ అభిమానులు ఫీల్ అవుతున్న వేళ. నాలుగో రోజు ఆ లోటు తీర్చేశారు భారత ఓపెనర్లు. బంగ్లాదేశ్ తన తొలి ఇన్నింగ్స్ లో 233 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం భారత్ బ్యాటింగ్ మొదలెట్టింది. ఓపెనర్లు రోహిత్, యశస్వీ వచ్చీ రావడంతోనే బజ్ క్రికెట్ మజా చూపించారు. సిక్సులు, ఫోర్లతో విరుచుకుపడ్డారు. ఫలితంగా 3 ఓవర్లలో 51 పరుగులు చేసింది. ఈక్రమంలో అతి తక్కువ బంతుల్లో 50 పరుగులు సాధించిన ఓపెనర్లుగా ప్రపంచ రికార్డు సృష్టించారు. అంతకు ముందు ఈ రికార్డు ఇంగ్లండ్ పేరు మీద (24 బంతుల్లో) ఉండేది. రోహిత్ శర్మ 11 బంతుల్లో 23 పరుగులు సాధించాడు. ఇందులో 3 సిక్సులు, 1 ఫోరు ఉన్నాయి. అనంతరం మెహదీ హసన్ బౌలింగ్ లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. జైస్వాల్ 50 (31 బంతుల్లో) బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. ఈ టెస్ట్ మ్యాచ్‌లో మరో రోజు ఆట మాత్రమే మిగిలి ఉంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ మ్యాచ్ డ్రా అవ్వడం ఖాయం. అయితే భారత ఓపెనర్ల వీర విహారం మాత్రం ఈ మ్యాచ్‌ని గుర్తుండిపోయేలా చేసింది.

# బజ్‌బాల్‌ను తలదన్నే విధ్వంసం..



## - కాన్పూర్‌లో రికార్డుల హోరు

అయ్యో.. రెండు రోజులు అసలు బంతే పడలేదు? రెండో టెస్టు డ్రా అవుతుందిపో! అనే బాధలో ఉన్న అభిమానులకు భారత జట్టు అసలైన క్రికెట్ మాజాను చూపింది. ఇంత దూకుడుగా ఆడుతున్నది భారత జట్టేనా? అని అందరికీ ఆశ్చర్యం కలిగేలా సాగింది తొలి ఇన్నింగ్స్. కాన్పూర్‌లో ఇంగ్లండ్ బజ్‌బాల్‌ను తలదన్నే విధ్వంసంతో మ్యాచ్‌పై పట్టు బిగించింది. ఫలితం తేలాలంటే అద్భుతం చేయాల్సిన దశలో కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్ లు వ్యూహం మార్చారు. అంతే.. టీమిండియా ఆట అదిరిపోయింది. స్కోర్‌బోర్డు రాకెట్ వేగంతో పరుగులు తీయగా.. బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటోకు దిమ్మతిరిగిపోయింది. నాలుగో రోజు క్రీజులోకి రావడమే ఆలస్యం ఓపె నర్ యశస్వీ జైస్వాల్(72 : 51 బంతుల్లో12 ఫోర్లు, 2 సిక్సర్లు) అటాకింగ్ గేమ్ మొదలైంది. ఈ యంగ్‌స్టర్ తన సునామీ ఇన్నింగ్స్‌తో బంగ్లాదేశ్ బౌలర్లను బెంబేలిత్తించాడు. టీ20 తరహాలో చెలరే గి కేఎల్ రాహుల్ (68 : 43 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లు) స్ట్రోక్ ప్లేతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దాంతో.. టెస్టు క్రికెట్ చరిత్రలో పలు రికార్డులు బద్ధలయ్యాయి. అవేంటంటే..?

# మిథున్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

## - ప్రధాని మోడీ అభినందనలు




మన దేశంలో సినీ రంగానికి సంబంధించి ప్రతిష్ఠాత్మకంగా భావించే అవార్డుల్లో 'దాదా సాహెబ్ ఫాల్కే' ప్రధానమైనది. ఈ ఏడాది అవార్డుకు ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్టు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. అక్టోబర్ 8న జరగనున్న జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కేంద్ర, సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ పోస్ట్ పెట్టారు. మిథున్ చక్రవర్తి అద్భుతమైన సినీ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. భారతీయ చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలు గుర్తించి ఈ ఏడాది దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం ఆయనకు అందించాలని జ్యూరీ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. మిథున్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ చలన చిత్ర రంగానికి ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి చేసిన అపారమైన సేవలను గుర్తించి ఆయనకు ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించడం ఆనందంగా ఉంది. విభిన్నమైన నటనతో ఆయన ఎన్నో తరాలను అలరించారు. ఎంతోమంది అభిమానాన్ని పొందారు. ఆయనకు నా అభినందనలని ప్రధాని పేర్కొన్నారు. ఈ పురస్కారానికి తాను ఎంపిక కావడంపై మిథున్ ఆనందం వ్యక్తంచేశారు. మాటలు రావడం లేదు. ఇలాంటి గొప్ప విజయాన్ని నేను అస్సలు ఊహించలేదు. చాలా సంతోషంగా ఉన్నా. నా కుటుంబానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు దీనిని అంకితం చేస్తున్నానని తెలిపారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన మిథున్ చక్రవర్తి.. బాలీవుడ్‌లో ఎన్నో చిత్రాల్లో యాక్ట్ చేసి పేరు ప్రఖ్యాతులు సొంతం చేసుకున్నారు. హీరోగానే కాకుండా సహాయనటుడు, విలన్‌గా కూడా ఆయన ఎంతోమంది స్టార్ హీరోల చిత్రాల్లో నటించారు. 1976లో 'మృగాయ'తో నటుడిగా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. 'ముక్తి', 'బన్సారీ', 'అమర్‌దీప్', 'ప్రేమ్ వివాహ్', 'భయానక్', 'కస్తూరి', 'కిస్మత్', 'మే ఔర్ మేరా సాథి', 'సాహస్', 'వాంటెడ్', 'బాక్సర్', 'త్రినేత్ర', 'దుష్మన్', 'దలాల్', 'భీష్మ', 'సుల్తాన్', 'గురు', 'కిక్', 'బాస్', డిస్కోడాన్సర్ వంటి చిత్రాలు ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టాయి. హిందీ, బెంగాలీ చిత్రాలతోపాటు కన్నడ, తెలుగు, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లోనూ ఆయన నటించారు. 'గోపాల గోపాల'తో తెలుగు వారికి సుపరిచితమయ్యారు. ఇందులో ఆయన ప్రతినాయకుడిగా కనిపించారు. అనంతరం 'మలుపు' అనే టాలీవుడ్ మూవీలోనూ ఆయన యాక్ట్ చేశారు. 'ఐ యామే డిస్కో డాన్సర్' అన్న పాటతో దేశవిదేశాల్లో గుర్తింపు తెచ్చుకొన్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఆయనకు పద్మభూషణ్ అవార్డును కేంద్రం అందజేసింది.


## తండేల్‌లో నాగచైతన్య..సాయిపల్లవి

# డ్యాన్స్ సాంగ్



నవ యువ సామ్రాట్ నాగచైతన్య, లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి జంటగా నటిస్తోన్న రెండో చిత్రం 'తండేల్' పాన్ ఇండియాగా రూపొందుతున్న ఈ మూవీకి కార్తికేయ2 ఫేం చందూ మొండేటి దర్శకత్వం వహిస్తుండగా అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మించారు. శ్రీకాకుళం జిల్లా డి.మచ్చిలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ తండేల్ సినిమాను తెరకెక్కించడం విశేషం. వాస్తవ ఘటనలతో రూపొందిస్తున్న ఈ సినిమాలో ఇద్దరు ప్రేమికుల మధ్య వారి జీవితాల్లో సంభవించిన పరిస్థితులు, భావోద్వేగాలు ఇతర పరిస్థితులను చాలా గ్రిప్పింగ్‌గా, ఆకర్షణీయంగా తెరపై మలుస్తున్నాడు దర్శకుడు చందు మొండేటి. అదేవిధంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాకుళంలోని పురాతన శివాలయం శ్రీముఖలింగం సన్నిధిలో ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలను ప్రేరణగా తీసుకుని ఈ సినిమా కోసం మునుపెన్నడూ చూడని రీతిలో ఓ ప్రత్యేక శివరాత్రి పాటను ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలో ఇప్పటికే శివరాత్రి ఉత్సవ వైభవాన్ని తెలియజేసేలా భారీ సెట్టింగ్‌లు మరియు అత్యంత వ్యయంతో అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించగా శేఖర్ మాస్టర్ నృత్య దర్శకత్వంలో ఓ పాటను చిత్రీకరించారు. ఈ పాటలో నాగ చైతన్య, సాయి పల్లవిలతో పాటు వేలాది మంది డ్యాన్సర్‌లతో కలిసి డ్యాన్స్ చేశారు. అయితే ఈ పాట నాగ చైతన్య సాయి పల్లవిల కెరీర్‌లోనే మోస్ట్ స్పెషల్ సాంగ్స్ లో ఒకటిగా ఉండబోతుండగా దసరా పర్వదినం సందర్భంగా త్వరలోనే ఈ సాంగ్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర యూనిట్ ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు తాజాగా పాట షూటింగ్ సందర్భంగా తీసిన ఫొటోలను మేకర్స్ విడుదల చేశారు. కాగా ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారు. త్వరలోనే అధికారికంగా రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేయనున్నారు.

# జీబ్రా మూవీ టీజర్ విడుదల




యువ నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జీబ్రా' లక్ ఫేవర్స్ ది బ్రేవ్.. అన్నది ఉపశీర్షిక. ఈ సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తుండగా.. ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే యాక్షన్ క్రైమ్ కామెడీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మత్తు వదలరా ఫేం సత్య కూడా టీజర్‌లో మరోసారి నవ్వులు పూయించాడు. ప్రియా భవానీ శంకర్ , జెన్నిఫర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో పుష్పా సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) విలన్ పాత్రలో నటిస్తున్నాడు. సునీల్ సత్యరాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న కార్తీ

ప్రముఖ తమిళ నటుడు కార్తి విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన నటించిన 'సత్యం సుందరం' చిత్ర ప్రచారంలో భాగంగా కార్తీ విజయవాడ వచ్చారు. చిత్ర బృందంలో కలిసి ఇంద్రకీలాద్రికి వచ్చిన కార్తికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. 2013లో ఓసారి దుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చానని కార్తి చెప్పారు. మళ్లీ ఇప్పుడు కనకదుర్గమ్మ సన్నిధికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. 'సత్యం సుందరం' చిత్రం మంచి ఆదరణ పొందుతోందని సంతోషం వ్యక్తం చేశారు.



# మిథున్‌కు తోటి నటుల ప్రశంసలు

## - ఫాల్కే అవార్డుపై పవన్, బాలయ్య హర్షం

అత్యంత ప్రతిష్టాత్మకమైన 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డుకు ఎంపికైన మిథున్ చక్రవర్తికి ప్రస్తుతం శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీ డిప్యూటీ సీఎం మరియు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మిథున్ చక్రవర్తికి అభినందనలు తెలుపుతూ ఓ ప్రకటనను విడుదల చేశారు. ప్రముఖ నటులు, రాజ్యసభ సభ్యులు మిథున్ చక్రవర్తిగారికి దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం ప్రదానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషాన్ని కలిగించింది. మిథున్ చక్రవర్తిగారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. హిందీ, బెంగాలీ చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు. 80వ దశకంలో దేశవ్యాప్తంగా యువతపై ఆయన ప్రభావం ఉంది. 'డిస్కో డ్యాన్సర్' చిత్రం ద్వారా ఆయన నృత్య శైలులు ఉర్రూతలూగించాయి. 'ఐ యామ్ ఏ డిస్కో డ్యాన్సర్...' అనే పాటను ఎవరూ మరచిపోలేరు. అని పేర్కొన్నారు. నటసింహం నందమూరి బాలకృష్ణ 'దాదా సాహెబ్ ఫాల్కే' పురస్కారానికి ఎంపికైన మిథున్ చక్రవర్తికి అభినందనలు తెలుపుతూ ఓ లేఖను విడుదల చేశారు. ఇందులో..విలక్షణ నటుడు, మిత్రుడు మిథున్ చక్రవర్తికి ప్రతిష్ఠాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించడం హర్షించదగ్గ విషయం. తొలి చిత్రం 'మృగయా'తోనే నటునిగా తనదైన బాణీ పలికించి, జాతీయ స్థాయిలో ఉత్తమ నటునిగా నిలిచారు మిథున్ చక్రవర్తి. ఆరంభంలో వాస్తవ చిత్రాలతో సాగినా, తరువాత బాలీవుడ్ కమర్షియల్ మూవీస్‌లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించారు మిథున్. ముఖ్యంగా 'డిస్కో డాన్స్'కు మిథున్ చక్రవర్తి విశేషమైన పేరు సంపాదించి పెట్టారు. మిథున్ చక్రవర్తితో నాకు చిత్రబంధం ఉంది– అదెలాగంటే నేను సోలో హీరోగా బయటి సంస్థల చిత్రాలలో నటించడానికి తొలిసారి కెమెరా ముందుకు వచ్చిన చిత్రం 'డిస్కో కింగ్'. ఈ చిత్రానికి మిథున్ చక్రవర్తి హిందీ సినిమా 'డిస్కో డాన్సర్' ఆధారం. అలా మా ఇద్దరికీ చిత్రబంధం ఉంది. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యుత్తమమైన 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డుకు ఎంపికైన మిథున్ చక్రవర్తికి నా హృదయపూర్వక శుభాభినందనలు. మిథున్ నటునిగా మరెన్నో విలక్షణమైన పాత్రలలో మురిపిస్తూ సాగాలని ఆశిస్తున్నాను..' అంటూ నందమూరి బాలకృష్ణ ఈ లేఖలో పేర్కొన్నారు.



# నారాయణమంత్రంపై కీరవాణి ఆడియో



## - అభినందించిన డిప్యూటి సిఎం పవన్

ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం. ఎం. కీరవాణికి ధన్యవాదాలు తెలుపుతూ ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓ ప్రకటనను విడుదల చేశారు. తిరుమల మహా ప్రసాదం అయిన లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై పవన్ కళ్యాణ్ ఈ ఆవేదన నిమిత్తం ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన విషయం తెలిసిందే. ప్రాయశ్చిత్త నిమిత్తం అంతా నారాయణ మంత్రం పఠిస్తున్నారు. అలా నారాయణ మంత్రం పఠించే వారందరి కోసం సంగీత దర్శకుడు కీరవాణి ఓ ఆడియో రికార్డ్ చేశారు. ఆడియో రికార్డ్ చేసిన కీరవాణికి, ఆయన టీమ్‌కు ధన్యవా దాలు తెలుపుతూ.. జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ అధికారికంగా ఓ ప్రకట నను విడుదల చేశారు. అందులో.. 'ఓం నమో నారాయణాయ' మంత్రాన్ని ప్రజానీ కం పఠించేందుకు అనువుగా ఆడియో రికార్డు రూపొందించిన ప్రముఖ సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరికీ తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ ఆవేదన నుంచే ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించాను. ఈ దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులతో పాటు ధార్మిక విశ్వాసాలు కలిగినవారందరూ ఆలయా ల్లో పూజలు, హోమాలు, భజనలు చేస్తున్నారు. వారంతా ఓం నమో నారాయణాయ మంత్రం పఠిస్తున్నారు. అందుకు అనువుగా కీరవాణి ఆడియో రికార్డు చేశారు. భక్తి భావంతో సాగింది. ఇందులో భాగం పంచుకున్న సంగీత కళాకారులకి, సాంకేతిక నిపుణులకి ధన్యవాదాలు. ధర్మో రక్షతి రక్షిత:' అని పేర్కొన్నారు.